ప్రజాశక్తి

గురువారం 19 డిసెంబర్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ఇద్దరు బాలలకు
వెట్టిచాకిరీ నుంచి విముక్తి

- స్వస్థలాలకు పంపిన అధికారులు
- బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీకి కలెక్టర్ అభినందనలు



బాలలకు రిలీఫ్ సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వెట్టిచాకిరీ (బాండెడ్ లేబర్) రహిత, బాల కార్మిక రహిత ప్రకాశం జిల్లా ఆవిర్భావమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. వెట్టిచాకిరీ నుంచి ఇద్దరు కిశోర బాలలకు విముక్తి కల్పించింది. మధ్యప్రదేశ్ నుంచి వచ్చి ఒంగోలు సమీపంలోని కరవదిలోని కళ్యాణ్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో వెట్టి చాకిరీ చేస్తున్న వీరిని విడిపించి.. స్వస్థలానికి పంపించేందుకు కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా చర్యలు తీసుకున్నారు. పనిచేసిన కాలానికి చట్టప్రకారం రావలసిన డబ్బులను సంబంధిత పరిశ్రమ నుంచి వీరికి ఇప్పించారు. 2014 తరువాత రాష్ట్రంలోనే ప్రథమంగా ప్రకాశం జిల్లాస్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ ఇటీవల ఏర్పడ్డాక ఈ కోణంలో వచ్చిన తొలి ఫిర్యాదుపై కొన్ని గంటల వ్యవధిలోనే వేగంగా స్పందించారు. బాధితులను విడిపించేలా సమన్వయంతో పనిచేసిన అధికారులను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అభినందించారు.

మధ్యప్రదేశ్‌లోని దిండోరి జిల్లా నుంచి ఎనిమిది మంది కళ్యాణ్ ఆక్వా పరిశ్రమలో పని కోసం వచ్చారు. వచ్చిన కొన్నిరోజులకే నలుగురు తిరిగి వెళ్లిపోయారు. అనంతరం మరో ఇద్దరు ఇక్కడ పనిచేయలేక వారి స్వస్థలాలకు తిరిగి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో మిగిలిన ఇద్దరు కూడా వెళ్లిపోతారేమోనన్న ఉద్దేశంతో వారి వద్ద ఉన్న మొబైల్స్‌ను సంబంధిత పరిశ్రమ నిర్వాహకులు తీసేసుకున్నారు. ఈ ఇద్దరికీ టెలిఫోన్ సదుపాయం లేకుండా చేయడంతో పాటు రెండున్నర నెలల పని కాలానికి ఇవ్వవలసిన డబ్బులను కూడా చెల్లించలేదు. మరోవైపు స్వస్థలాలకు వెళ్లిన వారు ఇక్కడ ఉన్న ఇద్దరి గురించి, తాము ఎదుర్కొన్న పరిస్థితుల గురించి సంబంధిత జిల్లా అధికారుల దష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు ప్రకాశం కలెక్టర్‌కు ఈ విషయాన్ని తెలియజేశారు. స్పందించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బాధితులను విడిపించే ఆపరేషన్ చేపట్టాలని ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్నను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీసు, కార్మిక శాఖ అధికారులతో ఆర్డీవో ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ▶ 2లో

వణికిస్తున్న తుపాన్లు



ఇటీవల వర్షాలకు నాగులుప్పలపాడులో నీటి మునిగిన పొగాకు పంట (ఫైల్)

- ఇప్పటికే రెండు నెలల్లో రెండు సార్లు పంటలు మునక
- తాజా అల్పపీడనంతో రబీ పంటలకు తప్పని ముప్పు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనాలు రైతులను వణికిస్తున్నాయి. భారీవర్షాలకు పంటలు మునకేస్తున్నాయి. రైతులు కోలుకోలేని దెబ్బతింటున్నారు. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల అక్కడక్కడా వర్షాలు పడుతున్నాయి. ఇప్పుడు ఏ పంటకూ వర్షం అవసరం లేదు. వర్షాల వల్ల నష్టం తప్ప రైతులకు మేలు లేదు. ఈ తరుణంలో అల్పపీడనం వల్ల ఏం జరుగుతుందోనన్న ఆందోళన పెరుగుతోంది. వాతావరణం మారిపోయింది. రెండు, మూడు రోజులుగా ఎండ లేదు. మబ్బు పట్టింది. దీని వల్ల పైర్లకు పురుగు కూడా ఆశించనుంది. రైతుల్లో కలవరం పెరిగింది. మిర్చి తోటలకు ముప్పు ఎక్కువగా ఉంది. ఎదుగుదల దశలో కొన్ని పంటలు, పూతపిందె దశలో అనేక పంటలున్నాయి. అన్ని రకాల పంటలకు ఇప్పుడు వర్షం కురిస్తే నష్టం తప్పదు. పొగాకు తోటలూ దెబ్బతింటాయి. ఇక ఇప్పటికే రెండు సార్లు భారీ వర్షాలు రైతులను ముంచాయి. ఇటీవల సంభవించిన ఫెంగల్ తుపాను వల్ల కురిసిన వర్షాలకు జిల్లాలో 11,187 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. అంతకుముందు అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలకు 10 వేల హెక్టార్లకు పైగా దెబ్బతిన్నాయి. ఇలా ఇప్పటికే రెండు సార్లు పంటలు మునిగాయి. పంటలపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. ఇప్పుడు పొగాకు రైతుల్లో ఆందోళన కలుగుతోంది. ఎందుకంటే వర్షాలు కురిస్తే వేసిన పొగతోటలు కుళ్లిపోతాయి. తిరిగి మళ్లీ నాట్లు వేయాల్సి వస్తుంది. మంచు కారణంగా పంటలకు చీడపీడలు ఆశిస్తాయని ఆందోళన చెందుతున్నారు. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ప్రభావం ఎలా ఉంటుందో చూడాల్సిందే..

కొత్తపట్నంలో ఫిషింగ్ హార్బర్‌కు గ్రీన్‌సిగ్నల్

కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన దామచర్ల సత్య

ప్రజాశక్తి-ఒంగోలు

కొత్తపట్నం వద్ద ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ సందర్భంగా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో కేంద్ర ఓడ రేవులు మరియు నౌకాయన శాఖ మంత్రి శరాబానంద సోనోవాల్‌ను కలిసి కొత్తపట్నం వద్ద ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా కషిచేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కొత్తపట్నం వద్ద సింగ్ హార్బర్ ఏర్పాటుతో ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు అవసరమైన 40 ఎకరాల భూమిని గుర్తించేందుకు కేంద్రప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్రం

- ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే ముస్లిములపై భౌతికదాడులు
- ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే ముస్లిములపై భౌతికదాడులు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన పాలకులు ఆ స్ఫూర్తిని దెబ్బతీస్తూ గత కొన్నేళ్లుగా ముస్లిం సామాజిక వర్గమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం, యూనిఫాం సివిల్ కోడ్, ట్రిపుల్ తలాఖ్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు వంటి నల్లచట్టాలు రూపొందించిందన్నారు. ఇవన్నీ నేరుగా ముస్లిముల పట్ల వివక్ష చూపుతున్నాయన్నారు. ప్రపంచ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాలులో ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 'మైనారిటీల హక్కులు- ప్రభుత్వ విధానాలు' అంశంపై సదస్సు బుధవారం జరిగింది. సదస్సుకు సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్ అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ మైనార్టీ ప్రజలు ప్రజాస్వామికవాదులు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ ఆర్‌ఎస్‌ఎస్ వ్యవహరించదల్చుకున్న వైఖరిని అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారతదేశ పౌరులందరూ రాజ్యాంగం ఎదుట సమానమేనని, జాతి, మతం, కులం,లింగ, వర్ణ, ప్రాంత వివక్షకు తావు లేకుండా అందరికీ సమాన దక్పథం కలిగి ఉండాలన్నారు. ఏ సామాజికవర్గానికి కొమ్ముకాయటానికి లేదా అణచివేతకు గురిచేయడానికి రాజ్యాంగం అవకాశం ఇవ్వదన్నారు. ఆర్టికల్ 25 ద్వారా దేశంలో ఏ మతస్తులైనా వారి వేషభాషలు, సంస్కృతి సాంప్రదాయాలు కొనసాగిస్తూ మతాచారాలు పాటించే మతస్వాతంత్ర్యపు హక్కును రాజ్యాంగమే కల్పిస్తుందన్నారు. కార్యక్రమానికి పఠాన్ కరిముల్లాఖాన్ సమన్వయకర్తగా వహించగా, వక్తలుగా హైకోర్టు అడ్వకేట్ షేక్ కరిముల్లా, ముస్లిం ధార్మిక నాయకులు ఆబీద్ మౌలానా, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ ప్రసంగించారు. కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహ్మద్ రఫీ, ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హుస్సేన్, ముస్లిం నాయకులు పఠాన్ హనీఫ్‌ఖాన్, కఫిల్ బాషా, అబ్దుల్ రవూఫ్, తంబి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాని
ప్రగతిపథంలో నడిపిద్దాం

- అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి
- కలెక్టర్ వెంకటమురళి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి చెప్పారు. అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని జిల్లాల కంటే బాపట్లను ప్రథమ స్థానంలో నిలిపేలా కషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అంశాలపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. 12 శాఖల పనితీరుపై ఆయన సుధీర్ఘంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర-2047 లక్ష్యం దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. అధికారులంతా ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. బాపట్ల జిల్లాలో ఉత్పత్తులు పెంచడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్ధవంతంగా సద్వినియోగం చేసుకునేలా అధికారులు పనిచేయాలన్నారు. ఇందుకోసం సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. బాపట్ల జిల్లా అభివద్ధికి మూలాలను గుర్తించాలని, వనరులను బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్లలో రైతు ఉత్పత్తులను మరింత పెంచాలన్నారు. ప్రకతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రస్తుతం 34 వేల ఎకరాలలో 31, 201 మంది రైతులు ప్రకతి వ్యవసాయంతో పంటల సాగు చేస్తున్నారన్నారు. రైతులను మరింత చైతన్య పరుస్తూ... పురుగుమందులు, రసాయనాల వాడకాన్ని తగ్గించడానికి కషి చేయాలని ఆదేశించారు.

వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ఈ నెల 18, 19 తేదీలలో ధాన్యం ▶ 2లో

బాపట్ల జిల్లాని ప్రగతి పథంలో నడిపిద్దాం..

(మొదటిపేజీ తరువాయి)

పంటను కోయరాదని కలెక్టర్ తెలిపారు. ధాన్యం పంటలు తడిచి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, రైతులకు విస్తత ప్రచారం చేయాలన్నారు. పశు సంపద పెరగడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గోకులాలు, గేదెల షెడ్లను లక్ష్యం మేరకు నిర్మించాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతుండగా మరింత పెరిగేలా చూడాలన్నారు. గేదెలకు లక్ష్యం మేరకు డోసులు పంపిణీ చేయాలన్నారు. గహాల సర్వేలో కుటుంబాలన్నింటిని జియోట్యాగింగ్ చేయాలన్నారు. ఆరేళ్లలోపు చిన్నారుల అందరికీ ఆధార్ కార్డులు విధిగా నమోదు చేయాలన్నారు. అమత్-2 పథకం కింద పట్టణాలలోని ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ లు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. పట్టణాలలో రహదారులకు ఇరువైపులా చెత్త కనిపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డయేరియా వంటి కేసులు నమోదైతే అధికారులే బాధ్యులవుతారని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ఇద్దరు బాలలకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి

(మొదటిపేజీ తరువాయి)

దుర్గాభవానీ, ఒంగోలు లేబర్ ఆఫీసర్ ఎలిజబెత్తమ్మతో సమన్వయం చేసుకుంటూ, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్‌కుమార్, ఇతర ఎన్‌జిఒల సహకారంతో ఈ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ఆక్వా పరిశ్రమలో వెట్టిచాకిరీ చేస్తున్న ఒక బాలుడు, ఒక బాలికను వీరు విడిపించారు. బుధవారం మధ్యాహ్నం ఈ ఇద్దరికీ ప్రకాశం భవనంలో కలెక్టర్ రిలీఫ్ సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ఆర్డీవోతోపాటు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి ప్రియాంక, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. బాధితులు తమ స్వస్థలాలకు వెళ్లేలా, ఆక్వా పరిశ్రమపై చట్టప్రకారం చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలని ఈ సందర్భంగా ఆర్డీవోకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. వెట్టి చాకిరీ చేస్తున్న విషయం తెలిసిన ఒక్క రోజులోనే, కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే బాధితులను విడిపించేలా చర్యలు తీసుకున్న కలెక్టరుకు, అధికార యంత్రాంగానికి మధ్యప్రదేశ్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం : సిడిపిఒ

ప్రజాశక్తి - పంగులూరు : బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని కొరిశపాడు సిడిపిఒ కష్ణకుమారి తెలిపారు. పంగులూరు ఎంపిడిఒ కార్యాలయంలో కిశోర వికాసంపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే కష్ట నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జి.వీరాంజనేయులు, ఎంపిడిఒ స్వరూప రాణి, ఇఒఆర్‌డి సుమంత్, పంగులూరు పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ శివ చెన్నయ్య, పశు వైద్యుడు డాక్టర్ మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి -అద్దంకి

నూతనంగా నిర్మించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనాన్ని బుధవారం ప్రారంభించారు. స్థలదాత చిన్నిమురళీకష్ణ, ఆయన సతీమణి వసంతలక్ష్మి నూతన భవనాన్ని ప్రారంభించారు. పెన్షనర్ల యోధుడు డిఎస్.నకారా విగ్రహాన్ని విగ్రహదాత, విశ్రాంత ఉద్యోగుల సంఘం బాపట్ల-2 జిల్లా అధ్యక్షుడు రావుల బాపయ్య చౌదరి ఆవిష్కరించారు. కార్యాలయ గదిని ఎస్‌టిఒ ప్రసన్న లక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం షేక్ మస్తాన్ అధ్యక్షతన పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు, కోశాధికారి పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, జిల్లా అసోసియేట్ కార్యదర్శి టి. కష్ణయ్య, మార్టూరు శాఖ అధ్యక్షుడు కమాలుద్దీన్, ఇంకొల్లు శాఖ అధ్యక్షుడు వై.కష్ణమూర్తి, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు విశ్వరూపాచారి, కందికంటి సత్యనారాయణ, టి.మురళీధర రావు, ధర్మవరపు సీతారామయ్య,షేక్ షైదా, బత్తుల అంజయ్య, సిహెచ్. అంజలీదేవి, మారం కోటేశ్వరరావు, జి.యాకోబు, కె.సుధాకర రావు, సందిరెడ్డి వెంకటేశ్వర్లు, డాక్టర్ యు.దేవపాలన పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది

నాక్లయింట్ అయిన కాసంశెట్టి మల్లేశ్వరి, భర్త: వెంకటచెన్నయ్య వలన సంజాయిషీ పొంది తమ్మడపల్లి గ్రామం, యర్రగొండపాలెం మండలం. యావన్మందికి తెలియజేయునది ఏమనగా గుర్రపుశాల రెవెన్యూ పరిధిలోని 65.6 చ.గ.లు ఖాళీ స్థలము. సర్వే నెం: 525లో నా క్లయింట్‌కు పైన పేర్కొనబడిన స్థలము కాసంశెట్టి వెంకటచెన్నయ్య, తండ్రి: పిచ్చయ్య సెటిల్‌మెంట్ డీడ్ రిజిష్టర్ కాబడి - నశీది. వైడ్ డాక్యుమెంట్ నెం: 7545/2024 (రిజిష్టర్ కాబడిన తేదీ: 21/09/2024). నా క్లయింట్ సదరు డాక్యుమెంట్ బస్సు ప్రయాణంలో పోగొట్టుకున్నది ప్రస్తుతం ఆప్టస్ ఫైనాన్స్‌లో మార్కాపురం బ్రాంచి నందు ఇంటి రుణం కొరకు తాకట్టు పెట్టదలచినది. ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నా ఈ నోటీసు జారీ చేసిన ఏడు రోజుల లోపల మమ్మలిశీ సంప్రదించగలరు. ఆ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రసుకుఅందజేయగలరు.

ఇట్లు

పురాణం సుబ్రహ్మణ్యం, బిఎస్‌సి, బిఎల్

అడ్వకేట్, మార్కాపురం

సెల్: **9346975916**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:40/2024

పూదొక వెంకటేశ్వర్లు ... వాది

వర్సెస్

నారబోయిన వెంకట్రావు ...ప్రతివాది

To,

నారబోయిన వెంకట్రావు తండ్రి పెద్ద సుబ్బయ్య, డ్రైవర్స్ కాలనీ, విశ్వనాధపురం, పొదిలి టౌన్, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోటు పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి మీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ:30-01-2025 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం 10:30 ని.లకు పైవారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడని తెలుసు కొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:30-01-2025 ఇట్లు

తాటికొండ రామ మోహన్‌రావు,

వాది తరుపు అడ్వకేట్,

పొదిలి, ప్రకాశం జిల్లా.

సెల్ :**9885636729.**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెంబర్ 233/2022

వెన్నపూస చిన్న వెంకటరెడ్డి ... వాది

వర్సెస్

రొక్కము వేమారెడ్డి ... ప్రతివాది

To,

రొక్కము వేమారెడ్డి, తండ్రి వీరారెడ్డి, పాల వ్యాపారము, గుండం చర్ల గ్రామము, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ వాది దావా ప్రాంసరీ నోటు పరిహారం రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేది:24-01-2025 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడిన ఇందుమూలముగా తెలుసుకొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 24-01-2025 ఇట్లు

తాటికొండ రామ మోహన్‌రావు,

వాది తరపు అడ్వకేట్,

పొదిలి, ప్రకాశం జిల్లా.

సెల్ : **9885636729.**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ నెంబర్:873/2023.

ఐ.ఏ.నెంబర్:874/2023.

ఇన్

ఓ.ఎస్. నెం:341/2022

1. మన్నం శ్రీనివాస్(డైడ్)
2. మన్నం రాధ మరియు వగైరాలు ... పిటీషనర్లు

వర్సెస్

కాటూరి విజయలక్ష్మి ... రెస్పాండెంట్

To, కాటూరి విజయలక్ష్మి భర్త శ్రీనివాసులు, R/o నిర్మల కాన్వెంట్ వెనక, పొదిలి టౌన్, పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

నోటీసు అండర్ ఆర్డర్ 22 రూల్ 3 మరియు 9 సీపీసీ

పై నెంబర్ల పిటిషనర్లు చనిపోయిన 1వ వాది/ పిటిషనర్ యొక్క వారసులుగా చేర్చమని కోరి పిటిషన్లు దాఖలు చేసినందున సదరు పిటిషన్లు మీకు జారీ నిమిత్తం తేదీ : 08-01-2025దినకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు కానీ మీ తరపు వకీలు ద్వారా కానీ పైవారి కోర్టులో ఉదయం 10:30 గంటలకు హాజరై మీఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేది :17-12-2024

వాయిదా తేదీ : 08-01-2025 ఇట్లు

షేక్ షబ్బీర్, MBA, LLB,

పిటీషనర్ల తరుపు అడ్వకేట్,

పొదిలి, ప్రకాశం జిల్లా.

సెల్ : **9440250903.**

మహారాజశ్రీ

మార్కాపురం 6వ అదనపు సెషన్స్ జిల్లా జడ్జి గారి కోర్టులో

డి.ఓ.పి. నెం: 31/2023

పెట్ల అలియాస్ అంబడిపూడి శ్రావణి..... పిటీషనరు

వర్సెస్

పెట్ల సాల్మన్ .... రెస్పాండెంటు

టు,

పెట్ల సాల్మన్, వయసు 37 సం॥, తండ్రి: చిన్న వెంకటయ్య, బేల్దారి మేస్త్రీ, నడిగడ్డ గ్రామం, త్రిపురాంతకం మండలం.

పై నెంబరు పిటీషన్‌లో, పిటీషనరు పెట్ల అలియాస్ అంబడిపూడి శ్రావణి భర్త మరియు రెస్పాండెంటు అయిన పెట్ల సాల్మన్ నుండి విడాకులు మంజూరు చేయమని పై కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నది. సదరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన నీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ నీవు అందుబాటులో లేని కారణంగా పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా పిటీషను సమన్లు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా : 31-12-2024వ తేదీన పగలు 10:00 గంటలకు నీవు స్వయముగా లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై విషయంను మీ పరోక్షముగా తీర్మానించబడును అని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి -త్తర్వులతో //

వాయిద॥: 31-12-2024

ఇట్లు

తొమ్మండ్రు హరికృష్ణ

అడ్వకేట్, మార్కాపురం.

బహిరంగ ప్రకటన

ఇందుములముగా యవన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

చిట్టాబత్తిన బాలకృష్ణ S/o కల్లయ్య, కావలి పట్టణం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వాస్తవ్యులు అను వారితో, నాక్లయింట్ అయిన శ్రీకంచర్ల ఆనందరావు S/o రామయ్య ఏకైక కుమార్తె అయిన గాయత్రితో తేదీ 17-02-2012న హిందూ సంప్రదాయం ప్రకారం, ఒంగోలులో ఘనముగా పెళ్లి జరిగింది. ప్రస్తుతం నా క్లయింట్ కుమార్తె U.S.A ఉంది. తదుపరి నా క్లయింట్ కుమార్తె పైన సదరు చిట్టాబత్తిన బాలకృష్ణ ఒంగోలు ఫ్యామిలీ కోర్టులో FCOP No: 149/2023గా విడాకుల కొరకు కేసు దాఖలు చేసి expartee డిక్రీ పొందగా, సదరు డిక్రీ ని రద్దు చేయమని పిటిషన్ దాఖలు చేయగా, ప్రస్తుతం పిటిషన్ నిల్వలో ఉంది. కానీ మా క్లయింట్‌కి తెలియుటలో సదరుచిట్టాబత్తిన బాలకృష్ణ రెండవ పెళ్లి చేసుకొనుటకు ప్రయత్నాలు చేయుచున్నడని తెలియవచ్చింది.

కావున ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, చిట్టాబత్తిన బాలకృష్ణ S/o కల్లయ్యతో ఎవరు కూడా పెళ్లి సంబంధం పెట్టుకోరాదని, ఒక వేళ ఎవరైనను సంబంధం పెట్టుకోనిన యెడల రద్దు చేసుకోమని, ఒకవేళ అయినను పెళ్లి సంబంధం పెట్టుకోవాలి అనుకొంటే, వారు చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు అర్హులని యావన్మందికి ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

ఇట్లు,

నగరికంటి శ్రీనివాసరావు,

అడ్వకేట్, ఒంగోలు,

సెల్ : **9393077780.**

గ్రామపంచాయతి కార్యాలయము

పూసపాడు, ఇంకొల్లు మండలం

ఆర్.ఓ.సి.నెం:5/2024 టెండరు ప్రకటన **తేదీ :18-12-2024**

బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామపంచాయతి కి 2024-25 సంవత్సరం నకు అవసరమైన, PH,PWS, విద్యుత్ సామాన్లు మరియు స్టేషనరీ సప్లైచేయుటకు తేదీ : 24-12-2024 మద్యాహ్నం గం .12.00 లకు స్టీల్డు టెండర్లు ఈ క్రింది సంతకము దారు చేగాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును ఆదే రోజు మద్యాహ్నం గం .12.30 ని.లకు హాజరైన టెండరు దార్లు సమక్షంలో టెండర్లు తెరవబడును.నిర్ణత ధరావత్తు చేల్లించి సదరు రశీదును టెండరు షెడ్యూలకు జతపరచవలెను .మిగిలిన వివరములు ఈకార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవలెను .

వ.నెం	టెండరు వివరము	ధరావత్తు
1.	2024-25సం.నకు పారిశుధ్య సామాన్లు సప్లై చేయుట	రూ. 200/-
2.	2024-25సం.నకు PWS సామాన్లు సప్లై చేయుట	రూ. 200/-
3.	2024-25సం.నకు విధ్యుత్ సామాన్లు సప్లై చేయుట	రూ. 200/-
4.	2024-25సం.నకు స్టేషనరీ సామాన్లు సప్లై చేయుట	రూ. 100/-

గమనిక :1 ఏకారణము తెలుపకయే టెండరు రద్దు చేయుటకు ,వాయిదా వేయుటకు పంచాయతీ కార్యదర్శి కి అధికారము కలదు

2 గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి బిల్లులు చెల్లించబడును

3) టెండరు దారుడు GST నెంబరు కలిగి యుండవలెను

4) టెండరు షెద్యులు ఒకటికి రూ 50/- లు చెల్లించవలెను .

సం// వి.శ్రీనివాసరావు

పంచాయతీ కార్యదర్శి

గ్రామపంచాయతి ,పూసపాడు

గ్రామ పంచాయతీ కార్యాలయము,

సింగరాయకొండ టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.08/2024, టెండర్ నోటీసు **తేది: 18-12-2024**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, సింగరాయకొండ గ్రామపంచాయతీ నందు 2024-25 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుటకు సీలు వేచిన టెండర్లు తేది: 28-12-2024 ఉదయం 10.00గం.ల నుండి 12.00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి గారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ టెండర్లు స్వీకరించబడును.సీలు టెండర్లను అదే రోజు మధ్యాహ్నము 3.00 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షమున టెండర్లను తెరువబడును.ఆసక్తి కలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండర్ ధరావత్తు చెల్లించి రశీదును టెండర్ షెడ్యుల్‌కి జతపరచవలెను. ధరావత్తును చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏ కారణము చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు పంచాయతీ కార్యదర్శి గారికి అధికారము కలదు.ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరము	ధరావత్తు
1	2024-25 సంవత్సరమునకు అవసరమైన P.H సామానులు సప్లై చేయుట.	2,000/-
2	2024-25 సంవత్సరమునకు అవసరమైన P.W.S. సామానులు సప్లై చేయుట.	2,000/-
3	2024-25 సంవత్సరమునకు అవసరమైన P.H సిబ్బందికి అవసరమైన దుస్తులు మరియు వగైరాలు సప్లై చేయుట.	2,000/-
4	2024-25 సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామానులు సప్లై చేయుట.	1,000/-
5	2024-25 సంవత్సరమునకు అవసరమైన కరెంట్ సామానులు సప్లై చేయుట.	2,000/-

గమనిక : 1.టెండరుదారులు జి.యస్.టి, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండరులో పల్గొనవలెను.

2.టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను.

3.గ్రామపంచాయతీ సిబ్బంది జీతములు మరియు కరెంట్ బిల్లులు చెల్లించిన తదుపరి మాత్రమే బిల్లులు చెల్లించబడును.

4.గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి మాత్రమే బిల్లులు చెల్లించబడును. వడ్డీలు చెల్లించబడవు.

పంచాయతీకార్యదర్శి

గ్రామపంచాయతీ, సింగరాయకొండ

పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు

వరుస దొంగతనాలతో జనం బెంబేలు

ప్రజాశక్తి-కొండపి

నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో దొంగలు హల్చల్ చేస్తున్నారు. తమను ఆపేవారు ఎవరు..? అడ్డుకునేవారు ఎవరు అంటూ..? దొంగలు దొంగతనాలు నేరుగా పోలీస్ శాఖకు సవాల్ విసురుతున్నారు. ఇందుకు ఉదాహరణగా ఇటీవల కొండపిలో జరిగిన దొంగతనాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొండపి మండలంలో పలు గ్రామాలలో పట్టపగలే దొంగతనాలు జరుగుతున్నాయి. మండల కేంద్రమైన కొండపిలో అందుబాటులో ఉన్న వాహనాలు, వస్తువులు, ఆఖరుకు ప్రభుత్వ బ్యాంకులకు చెందిన ఏటీఎంలో కూడా దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో ఓ దొంగ ఏటీఎంను బద్దలు కొట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు. ప్రజలు అలికిడిని విని దొంగ పారిపోయాడు. ఈ సంఘటన సిసి కెమెరాలో



దొంగలు పగులకొట్టిన ఏటీఎం (ఫైల్)

రికార్డు కూడా అయింది. అదేవిధంగా ఇటీవల కొండపిలోని కామేపల్లి రోడ్డులో పాత పంచాయతీ కార్యాలయం ప్రక్కన గుమ్మళ్ల రాంబాబుకు చెందిన ట్రక్కుతోపాటు ట్రాక్టరును దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ విషయమై బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రాంబాబుకు సంబంధించిన ద్విచక్రవాహనం కూడా గత కొన్ని నెలల క్రిందట చోరీకి గురయ్యింది. ఈ విషయం కూడా కొండపి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పెరిదేపిలోని ఎస్సీ కాలనీలో పట్టపగలే ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బులు, బంగారం, ఆభరణాలు సైతం దొంగలించుకొని పోయారు. కొండపిలో పొదిలి రోడ్డులో సిమెంట్ బ్రిక్స్ వద్ద ట్రాక్టరును కూడా దొంగతనంగా తీసుకొని వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఆ ప్రాంతంలో ఉన్నవారు గమనించి వెంటనే అక్కడికి వెళ్లేసరికి దొంగలు పారిపోయారని ఆ ప్రాంతం వారు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతుండగా, గ్రామీణ ప్రాంతాలలో ఇంటి దగ్గర ఎవరూ ఉండే పరిస్థితి లేదు. ట్రాక్టర్లు, రైతుకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు అన్నీ ఇంటి ఆవరణలో పెట్టి పనులకు వెళ ్తుంటారు. ఇలాంటి చోరీల నివారణకు పోలీసు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రమాదంలో ధ్వంసమైన కారు, ద్విచక్రవాహనం

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

భర్త మృతి, భార్యకు గాయాలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం



మృతి చెందిన గంగరాజు

కారు, బైకు ఢీకొన్న ప్రమాదంలో భర్త రొడ్డ గంగరాజు (32) మృతి చెందగా భార్య నాసరమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ నుంచి నాగేశ్వరావు అనే వ్యక్తి కారులో యర్రగొండపాలెం బయలుదేరాడు. మేడపి వద్ద టోల్ ప్లాజా సమీపంలోకి చేరుకోగానే అటువైపు బైక్‌పై వెళ్తున్న గంగరాజు బైకును అదుపు తప్పి ఢీకొట్టాడు. గంగరాజుకు, అతని భార్యకు తీవ్ర గాయాలు కాగా హైవే అంబులెన్స్ సహాయంతో వినుకొండ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలకు చేర్చిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే గంగరాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన వైద్యం నిమిత్తం గంగరాజు భార్య నాసరమ్మను ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ శివ బసవరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భార్యపై భర్త దాడి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



గాయపడిన రేణుక

మద్యం మత్తులో భార్యపై భర్త దాడి చేసిన ఘటన మండల పరిధిలోని వలపర్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. వలపర్ల గ్రామంలో నివాసం ఉంటున్న తన్నీరు రేణుక ముగ్గు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంది. ఆమె భర్త జోగయ్య సెంట్రింగ్ పని చేస్తూ మద్యానికి బానిసై తరచుగా భార్యతో గొడవలు పడుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం డబ్బులు విషయమై భార్యతో గొడవ పడి అక్కడే ఉన్న ఇనుప రేకుతో విచక్షణారహితంగా తలపై దాడి చేయడంతో రేణుక తీవ్రంగా గాయపడింది. స్థానికులు మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు రేణుకను తరలించారు. వైద్యశాలలో డైనో ప్లాస్టర్ లేక పోవడంతో బాధితురాలి వద్ద రూ.200 తీసుకొని బయటి నుంచి తెప్పించి చికిత్స అందించారు. ప్లాస్టర్‌ను బయటి నుంచి తెప్పించడం ఏమిటని ప్రజలు చర్చించుకున్నారు.

గ్రావెల్ లారీలు అడ్డగింత

ప్రజాశక్తి-మద్దిపాడు: నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్‌ను తరలిస్తున్న లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ ఘటన మండల పరిధిలోని దొడ్డవరంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. విజయవాడ-బెంగుళూరు నేషనల్ హైవే పేరిట గుండ్లకమ్మ డ్యాం కుడి కట్టకు ఆనుకొని ఉన్న తిప్పను నిబంధనలకు విరుద్ధంగా తొవ్వుతున్నారని, దీనివలన భవిష్యత్తులో డ్యాంకు నీరు వస్తే కట్ట తెగి గ్రామంలోకి నీరు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతులు ఉన్నాయని చెబుతూ ఇష్టం వచ్చినట్టు తవ్వకాలు చేస్తున్నారని గ్రామంలో అతివేగంతో గ్రావెల్ లారీలు తిప్పుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలో గ్రావెల్‌ను లారీల ద్వారా తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు.

ద్విచక్ర వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-పొన్నలూరు: పొన్నలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనుక్ వాహనాలను తనిఖీ చేసి హెల్మెట్, లైసెన్సు, ఇన్సూరెన్స్ లేని వాహనదారులకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.

నల్లమలలో చిక్కుకున్న భక్తులు

కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రకాశం జిల్లా పరిధిలోని దట్టమైన నల్లమల అడవిలో చిక్కుకున్న భక్తులు సురక్షితంగా ఉన్నట్లు యర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల ఇష్టకామేశ్వరీదేవి ఆలయానికి కాలినడకన వెళ్తూ 15 మంది భక్తులు దారి తప్పారు. వీరు బాపట్ల జిల్లాలోని రేపల్లె మండలం మంత్రిపాలెం వాసులుగా గుర్తించినట్లు తెలిపారు. భక్తులు పోలీసులకు



అడవిలో చిక్కుకున్న భక్తులు



భక్తులను కాపాడిన పోలీసులు

ఫోన్‌చేసి సమాచారం అందించడంతో నల్లమల అడవిలో చిక్కుకున్న భక్తుల కోసం పోలీసుల గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా వారిని గుర్తించి రక్షించామని వివరించారు. వారికి ఆహార పదార్థాలు అందించామన్నారు. వీరిని పెద్ద దోర్నాల మీదుగా శ్రీశైలం తరలించినట్లు తెలిపారు. దీంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. భక్తులను రక్షించడంలో కృషి చేసిన పోలీసులను, అటవీ శాఖ సిబ్బందిని ఆయన అభినందించారు.

పాఠశాలలో డీఈవో తనిఖీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు



రికార్డులు పరిశీలిస్తున్న డీఈవో

మండలంలోని చిలకపాడు హైస్కూలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరు గుతున్న ఎస్ఏ1 పరీక్షల నిర్వహణ తీరును డీఈవో కిరణ్ కుమార్ పరిశీలించారు. పాఠశా లలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు సెలవులో ఉండటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 22 మంది విద్యార్థులకు గాను 15 మంది విద్యా ర్థులు మాత్రమే పాఠశాలకు హాజరవ్వగా, వారి లో 11 మంది మాత్రమే మధ్యాహ్న భోజనం తినటం, బియ్యం స్టాక్‌లో 16 కేజీలు ఎక్కువ ఉండటాన్ని డీఈవో పరిశీలించి ఇదేమిటని ప్రశ్నించారు. విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలు ఆశాజనకంగా లేవని, ఎస్ఏ 1 మార్కులు రిజిస్టర్‌లో నమోదు చేయకపోవడం, సీసీఈ రిజిస్టరును సదరు ఉపాధ్యాయుడు ఇంటికి తీసుకు వెళ్లడంపై డీఈవో అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలు పెంపుదలకు ఉపా ధ్యాయులు కృషి చేయాలని ఆయన ఆదేశిం చారు. విద్యార్థులందరూ పాఠశాలకు వచ్చేటప్పు డు యూనిఫామ్ ధరించి హాజరుకావాలని డీఈవో తెలిపారు. ఈయన వెంట హైస్కూల్ హెచ్ఎం పి.స్వప్న రాజు పాల్గొన్నారు.

పూర్వ మెడికల్ సూపరింటెండెంట్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి- రాచర్ల

గతంలో గిద్దలూరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన డాక్టర్ సూరిబాబు అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని అనుమల వీడు గ్రామానికి చెందిన యామ సంజయ్ బుధవారం ప్రజావేదికలో ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు హాస్పిటల్లో ఇద్దరు గైనకాలజిస్ట్ డాక్టర్లు ఉన్నప్పటికీ సూరిబాబు ఆపరేషన్ చేస్తూ సంబంధిత రోగుల నుంచి డబ్బులు వసూలు చేశారని, ఆరోగ్యశ్రీ ఆపరేషన్‌కు కూడా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. ఫేక్ బిల్లులు పెట్టి ప్రభుత్వం నుంచి వచ్చే ఆరోగ్యశ్రీ, ఇతర నిధులను కొల్లగొట్టారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి డాక్టర్ సూరిబాబు అవినీతి అక్రమాలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వచ్చారు.. వెళ్లారు..!

సాదాసీదాగా మండల సమావేశం -పలువురు అధికారుల గైర్హాజరు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మాట్లాడుతున్న ఎంపిపి

పెద్ద దోర్నాల మండల సర్వసభ్య సమావేశం వచ్చామా.. వెళ్లామా.. అన్నట్లు సాగింది. మండల పరిషత్ సమావేశపు భవనంలో బుధవారం ఎంపిపి గుమ్మా పద్మజ యల్లేష్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మహిళా సర్పంచ్‌ల స్థానంలో నిబంధనలకు తిలోదకాలిచ్చి వారి భర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి గుమ్మా పద్మజ యల్లేష్ మాట్లాడుతూ చలికాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కంది, మిరప, పత్తి తదితర పంటలకు తెగుళ్లు సోకి రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు ఎప్పటికప్పుడు రైతులకు సలహాలివ్వాలన్నారు. పబ్లిక్ పరీక్షలు దగ్గర్లోకి వచ్చిన నేపథ్యంలో విద్యాశాఖ ఉపాధ్యాయులు లేని పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యార్థులు వెనుకబడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తూ అవసరమైన వ్యాక్సిన్లు వేయించాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. సమావేశాలకు హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో నాసర్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్‌రెడ్డి, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య, ఎంఈవో మస్తాన్ నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబ, ఉపాధి ఏపీవో వినోద్ పాల్గొన్నారు.



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని కొత్తూరు సమీపంలో గల వెలిగొండ ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఎక్సైజ్ సిఐ సిహెచ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ సిహెచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, విక్రయించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైద్యుడు లేక.. వైద్యం అందక..

- మృత్యువాత పడుతున్న పశువులు
- ఆర్థికంగా నష్టపోతున్న పశుపోషకులు
- చోద్యం చూస్తున్న అధికారులు



అనారోగ్యానికి గురైన ఆవు

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు పశువైద్యశాలలో పర్మినెంట్ వైద్యుడు లేడు. సరైన వైద్యం అందక పశువులు వ్యాధుల బారిన పడి చనిపోతున్నాయి. దీంతో లక్షల రూపాయలు విలువ చేసే పశువులను పోషకులు పోగొట్టుకోవాల్సి వస్తుంది. రైతుల ఆందోళన చేసినా, ఇబ్బందులు పడుతున్న కూడా పాలకులు, అధికారులకు చెవికి ఎక్కడం లేదు. పశువులు రోగాల బారీన పడితే దూరప్రాంతాల లోని వైద్యశాలలకు తీసుకెళ్లాల్సి వస్తుందని పశు పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంగులూరులో నెలకొన్న ఓ ఆవు పరిస్థితి అటు యజమాని, ఇటు చూపర్లలన కంటనీరు పెట్టిస్తోంది.

పంగులూరు గ్రామానికి చెందిన చిలుకూరి సాంబశివరావు అనే రైతుకు రెండు సంవత్సరాల వయసు కలిగిన ఆవు దూడ ఉంది. దానికి రెండు నెలల క్రితం జ్వరం వచ్చింది. జ్వరం 105 ఉండటంతో మాత్రలు వేశాడు. రెండు రోజుల తర్వాత జ్వరం తగ్గి బాగానే ఉందనుకునే సమయంలో మళ్లీ దానికి మళ్లీ జబ్బు సోకింది. దాని తగ్గించుకోవడం కోసం పంగులూరులోని పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ డాక్టర్ లేక పోవడంతో వేరే గ్రామంలో పని చేసే డాక్టర్‌ను తీసుకొచ్చి వైద్యం చేయించాడు. అయినా తగ్గలేదు. పండుకొనేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు పడింది. మేత కూడా సక్రమంగా మేయలేక పోయింది. ఈ క్రమంలో రోజురోజుకు వ్యాధి పెరుగుతూ వచ్చింది. బయట డాక్టర్లను తీసుకువచ్చి రూ.30 వేలు వైద్యం కోసం ఖర్చుపెట్టారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గత పది రోజుల నుంచి శరీరం బొబ్బులు వచ్చాయి. అవి పగిలి చీమలు కారుతూ, ఎముకలు కూడా బయటకు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ దూడ ప్రాణాపాయ స్థితిలో ఉంది. తాను ఇష్టపడి, ఎంతో ప్రేమతో పెంచుకున్న లక్ష రూపాయల విలువైన ఆవు దూడ పరిస్థితి చూస్తే ఎంతో బాధగా ఉందని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పంగులూరు ఆసుపత్రిలో పర్మినెంట్ డాక్టర్ లేకపోవటం వల్లే ఇలా జరిగిందని ఆయన తెలిపారు. గతంలో సరైన వైద్యం అందక రూ. 80 వేల విలువైన ఎద్దు చనిపోయినట్లు ఆయన తెలిపారు. పశువులతో పాటు గొర్రెలు,మేకలు కూడా సరైన వైద్యం అందక చనిపోతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంగులూరు పశు వైద్యశాలకు పర్మినెంట్ వైద్యుడిని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ నాయకులు

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. స్థానిక రోటరీ భవన్ వద్ద కుట్టు మిషన్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ కాలేషావళి, డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ కుట్టు మిషన్లను రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, హైదరాబాద్ సిఎస్ ఆర్ ఇన్విటేటివ్ ఆఫ్ బిహెచ్ఆర్ మైనింగ్ మరియు ఇన్ఫ్రా లిమిటెడ్ హైదరాబాద్ వారి సహకారంతో అందజేసినట్లు తెలిపారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా తమ కుటుంబ జీవనోపాదులను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ క్యాంపు చైర్మన్ చిలుకూరు వీర రాఘవయ్య, రోటరీ సభ్యులు రాయిని రామారావు, జాగర్లమూడి సుబ్బారావు , గుర్రం ఆంజనేయులు ,ఆర్.వి. సుబ్బారావు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, పోలిశెట్టి సీతారామయ్య, పోతిన ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేస్తున్న రోటరీ క్లబ్ నాయకులు

క్రీడా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం నాగులపాలెంలోని ఎస్ఎన్ఆర్ఎ బధిరుల పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో రూ.7 వేల విలువైన క్రీడా సామగ్రి బుధవారం అందజేశారు. అనంతరం విద్యార్థులకు భోజనం పెట్టారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల్ కష్ణమోహన్ కుమార్తె మౌనిక జన్మదినం సందర్భంగా క్రీడా సామగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, సభ్యులు నాగబైరు శ్రీనివాసరావు, పంబి సదానంద రెడ్డి, పాబోలు వెంకన్న, రావి సత్యనారాయణ, నాగుబడి సుబ్బారావు, కొల్లా నరేంద్ర కుమార్, ఆకుల వెంకటేశ్వరరావు, కోట హరిప్రసాద్, పోలిశెట్టి చంద్రం, కారుమూడి సుబ్బారెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-అమృతలూరు

మండల పరిధిలోని ప్యాపర్రు గ్రామానికి చెందిన షేక్ నాన్నా సాహెబ్‌కు ముఖమంత్రి సహాయనిధి నుంచి రూ.1,50,000 నిధులు మంజూర య్యాయి. నాన్నా సాహెబ్ కుటుంబ సభ్యులకు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా రూ.1.50 లక్షల చెక్కున బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయకుడు

విద్యార్థుల పాత్ర కీలకం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి వేటపాలెం

దేశ ప్రగతిలో విద్యార్థుల పాత్ర కీలకమని చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ ఓటరు నమోదుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాటా డుతూ నిజాయతీ కలిగిన గల నాయకుడి ఎన్ను కోవడం ద్వారా దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుం దన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు ఈ అవగాహనా సదస్సులో జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఓటు హక్కు వజ్రాయుధంతో సమాన మన్నారు. ఈ కార్యక్రవ ంములో కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, విఆర్ఒలు, కళాశాల అధ్యాపకులు, పాల్గొన్నారు.



సిడిపిఒకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

హామీలు అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి - నిజాంపట్నం

అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని, అర్హులైన హెల్పర్స్‌కు ప్రమోషన్ కల్పించాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్. మణిలాల్ కోరారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పలపల్ల సిడిపిఒ అనసూయకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణిలాల్ మట్లాడుతూ గతంలో అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు మినిట్స్ కాపీ ఇచ్చినట్లు తెలిపారు. మినిట్స్ కాపీ ఇచ్చి ఏడాది గడిచిందన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదన్నారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలు మార్చాలన్నారు. సర్వీసులో ఉండి చని పోయిన అంగన్‌వాడీలకు దహన సంస్కార ఖర్చులకు రూ.20,000 ఇవ్వాలన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లపట్ల అంగన్ వాడీ ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్షురాలు వై.మేరీమణి, నాయకులు ఉష, బేబీరాణి, చైతన్య, మల్లేశ్వరి,శిరీషా పాల్గొన్నారు.

శిథిలావస్థలో తహశీల్దారు కార్యాలయం

భయాందోళనలో ఉద్యోగులు

ప్రజాశక్తి -వేమూరు

తహశీల్దారు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. శ్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ భవనాన్ని సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. భవనం పల్లపు ప్రాంతంలో ఉంటడంతో వర్షం పడినప్పుడల్లా కార్యాలయంలోకి నీరు చేరుతుంది. కార్యాలయం చుట్టుపక్కల పిచ్చి చెట్లు ఏపుగా పెరిగాయి. పాములు, జర్రెలు కార్యాలయంలోకి పవేశించి భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు అధికారులు వాపోతున్నారు. తహశీల్దారు కార్యాలయాన్ని ఆనుకొని వైద్యశాల ఉంది. ఈ వైద్యశాల నుంచి వస్తున్న దుర్గంధంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యశాలలోని వ్యర్థాలు పిచ్చిచెట్ల మధ్యలో వేస్తుండంతో దుర్గంధం వెదజల్లు తున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. దుర్గంధం కారణంగా విధులు నిర్వహించడానికి అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలిగించి నూతన భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.



తహశీల్దారు కార్యాలయం

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి

కలెక్టర్ తమీమ్అన్సారియా



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రజలకు, రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామ రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ తమీమ్ అన్సారియా హాజరై భూ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన భూ సంబంధ సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకొని.. అవి పరిష్కారం అయ్యే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. చిన్నపాటి వర్షం పడినా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీళ్ల వదిలినప్పుడు.. ఆ నీళ్లన్నీ గ్రామంలోకి వస్తున్నాయని, నీళ్ల గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను రైతు సంఘం నాయకులు ఉమామహేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, తహశీల్దార్ సుజన్‌కుమార్, గ్రామ సర్పంచ్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అందరికీ ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

- కమ్మ భవన్‌కు భూమి పూజ



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా కేంద్రమైన ఒంగోలులో కమ్మ భవన్ నిర్మించటం సంతోషంగా ఉందని, అన్ని వర్గాలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవాసంఘం ఆధ్వర్యంలో ఒంగోలు రాజీవ్ నగర్‌లో కమ్మ భవన్ భూమి పూజ కార్యక్రమంలో స్థల దాత చిడిపోతు వెంకటేశ్వర్లుతో కలిసి ఎమ్మెల్యే దామచర్ల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూములు ధరలు అధికంగా ఉన్నా స్థలదాత చిడిపోతు వెంకటేశ్వర్లు ముందుకొచ్చి భవన్ నిర్మాణానికి సహకరించటం ఆనందంగా ఉందని, ఆయనను అభినందించారు. కమ్మ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే దామచర్ల తెలియజేశారు. కమ్మ భవన్ నిర్మాణానికి పూనుకున్న ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ కమ్మవారు కూర్చొని మాట్లాడుకునేందుకు నేటి వరకు భవనం లేదన్నారు. దాతల సహకారంతో కమ్మ భవన్‌ను 4 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. కమ్మ భవన్ నిర్మాణానికి ఎన్ఆర్ఐలు, కులస్తులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్థల దాత చిడిపోతు వెంకటేశ్వర్లును సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారు, క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి నాగేశ్వరరావు, శ్రీ హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె.సీతారామయ్య, కార్యదర్శి ఆలా హనుమంతరావు, స్థల దాత చిడిపోతు వెంకటేశ్వర్లు, నాగబోయిన భాస్కరరావు, అబ్బూరి నవీన్ కుమార్, కాట్రగడ్డ రఘుపతిరావు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఖాతాదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించడమే లక్ష్యమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ తెలిపారు. ఒంగోలు రీజనల్ పరిధిలో బుధవారం ఆయన విస్తతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్యాంక్ మేనేజర్ల సమావేశానికి హాజరయ్యారు. సాయంత్రం ఒంగోలు భాగ్యనగర్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ కొత్త శాఖను గుంటూరు పరిపాలనా కార్యాలయం డిప్యూటీ జనరల్ మేనేజర్ క్రిష్ణ కుమార్ బి ప్రభు, ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎస్.గున్నేశ్వరరావు, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఏసిపిసి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పిటి వెంకట్రావు, భాగ్యనగర్ శాఖ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్లు కె.హారతి, ఎల్‌వివి నాగేశ్వరావు, వేదం రాజేష్ బాబు పాల్గొన్నారు. ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో ఒంగోలు ప్రధాన శాఖ ద్వారా ఒక బొలేరో వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా వాహన తాళాలను విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తికి అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 సెక్షన్ పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పేర్నమిట్ట దగ్గర రాజీవ్‌నగర్, మీరా కాలనీ, లింగారెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి పాండురంగారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి.. సహకరించాలని కోరారు.

డాక్టర్ టాన్యా సేవలు స్ఫూర్తిదాయకం

- డాక్టర్ ఎన్.ఉదయిని - ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



డాక్టర్ టాన్యా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ రంగారావు, కుటుంబసభ్యులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా వైద్యురాలుగా, ఐద్వా మహిళా ఉద్యమ నేతగా డాక్టర్ టాన్యా సమాజానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమైనవని డాక్టర్ ఉదయిని పేర్కొన్నారు. డాక్టర్ మోటూరు టాన్యా 83వ జయంతిని పురస్కరించుకొని బెతూన్ నర్సింగ్ హోమ్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజా వైద్యులు డాక్టర్ యన్.రంగారావు డాక్టర్ టాన్యా చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. డాక్టర్ యన్.ఉదయిని మాట్లాడుతూ డాక్టర్ టాన్యా ఒంగోలు నగరంలో ప్రముఖ మహిళా వైద్యురాలిగా ప్రజలకు విశేష సేవలు అందించడమే కాక, మహిళలు సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని, వారిలో చైతన్యం కలిగించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆమె అందించిన స్ఫూర్తితో బెతూన్ నర్సింగ్ హోమ్‌లో గత 13 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాన్ని నడుపుతున్నట్లు తెలిపారు. మంగళవారం జరిగిన ఈ వైద్య శిబిరంలో 100 మందికి పైగా మహిళలు క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టులు, ప్యాప్సుమీర్, మెమ్మోగ్రామ్ వంటి అనేక పరీక్షలు చేశామన్నారు. డాక్టర్ టాన్యా మనుమరాలు డాక్టర్ టి.స్వాతి శిబిరానికి హాజరైన మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ పురుషోత్తమరావు, డాక్టర్ సందీప్‌ప్రకాష్ మాట్లాడుతూ తమ హాస్పటల్‌లో అత్యాధునిక పరికరాలతో ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ వైద్యశాలకు చెందిన డాక్టర్ ఎ.దీప్తి క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సభకు అధ్యక్షత వహించిన ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ డాక్టర్ టాన్యా ప్రజా వైద్యురాలుగానే గాక, ఐద్వా ప్రకాశం జిల్లా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. టాన్యా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బెతూన్ నర్సింగ్ హోమ్ వైద్యులు మూడు తరాలుగా జిల్లా ప్రజానీకానికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. టాన్యా ఆశయాలను ముందుకు తీసుకెళతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాళ్లు యన్.మాలతి, ఎస్.కె.నాగూర్, జి.ఆదిలక్ష్మి, కె.రాజేశ్వరి, బి.రాజ్యలక్ష్మి, బి.పద్మ, పి.కపావతి, బి.రంగమ్మ, బి.పెద్ద గోవిందమ్మ, యస్ డి.అమీరున్నీసా, కె.విజయలక్ష్మి, పి.ప్రేమలత పాల్గొన్నారు.

కొనసాగిన మున్సిపల్ మేస్త్రీల దీక్షలు



దీక్షలలో కూర్చున్న మేస్త్రీలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో తొలగించిన మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు బుధవారం కొనసాగాయి. రెండో రోజు దీక్షలను ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రకాశం జిల్లా రీజనల్ అధ్యక్షులు బివి.రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు ప్రారంభించారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎస్‌డి హుస్సేన్ నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు జి.నరసింహ, టి.విజయమ్మ, సిఐటియు నాయకులు మహేష్ పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో అవినీతి జాడ్యం.!

- రిటైర్డ్ ఉద్యోగి లంచం ఇవ్వలేదని మెడికల్ బిల్లు మంజూరు చేయని వైనం.!

- ఫిర్యాదుతో స్పందించిన జిల్లా యంత్రాంగం..

- విచారణ చేపట్టిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో అవినీతి జాడ్యం తిష్టవేసింది. అదే శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగి లంచం ఇవ్వని కారణంగా మెడికల్ బిల్లు సైతం నిలిపివేశారు. ఆయన పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. లంచం ఇవ్వని కారణంగా మెడికల్ రీయింబర్స్‌మెంట్ నేటికీ అందలేదు. లంచం ఇవ్వడానికి ఇష్టం లేని రిటైర్డ్ ఉద్యోగి బివి చెన్నయ్య ఏకంగా ఆధారాలతో ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎపి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఆ శాఖ ఉన్నతాధికారులు ఎట్టకేలకు స్పందించారు. విచారణ అధికారిగా ఒంగోలులోని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎన్.జగత్‌శ్రీనివాస్ నియమితులయ్యారు. మార్కాపురంలోని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై బుధవారం విచారణ చేపట్టారు.

మార్కాపురంలోని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పి.ఇజాజ్ అహ్మద్ పనిచేస్తున్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు చూసేది కూడా ఆయనే. ఏ పని చేయాలన్నా... పైసలు ఇస్తేనే ఫైలు కదిలేదన్నట్లుగా ఇజాజ్ అహ్మద్ వ్యవహరిస్తారని సహచర సిబ్బందే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. అదే శాఖకు చెందిన రిటైర్డ్ లైవ్‌స్టాక్ ఉద్యోగి బివి చెన్నయ్య విషయంలోనూ ప్రస్తుత జూనియర్ అసిస్టెంట్ ఇజాజ్‌అహ్మద్ చేతివాటాన్ని ప్రదర్శించాలనుకున్నాడు. రిటైర్డ్ ఉద్యోగి చెన్నయ్య మాత్రం లంచం ఇచ్చేందుకు ఇష్టపడలేదు. రిటైర్డ్ లైవ్‌స్టాక్ బివి.చెన్నయ్య హనుమంతునిపాడు మండలంలోని సీతారామపురంలో పనిచేసి రిటైర్డ్ అయ్యాడు. ఆరోగ్యం సరిగ్గా లేక వైద్యం చేయించుకున్నాడు. చెన్నయ్య వైద్య ఖర్చుల బిల్లు రూ.47 వేలు రాగా సంబంధిత శాఖ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఇక్కడి డిప్యూటీ డైరెక్టర్ కూడా రూ.47 వేల మెడికల్ బిల్లు మంజూరు చేయాలని దరఖాస్తును అంగీకరించాడు. ఆ శాఖ కార్యాలయానికి సిఫారసు చేశాడు. డిప్యూటీ డైరెక్టర్ సిఫారసును సైతం ఇక్కడి జూనియర్ అసిస్టెంట్ ఇజాజ్ అహ్మద్ ఖాన్ లంచం ఇవ్వలేదనే కారణంతో సిఫారసు కొట్టివేతలతో బివి చెన్నయ్య పనిచేసిన హనుమంతునిపాడు మండలంలోని సీతారామపురంలోని కార్యాలయానికి పంపడం జరిగింది. ఈ విధంగా వెనక్కి పంపడం చట్టవిరుద్ధం.

ఇప్పట్లో తనకు రావాల్సిన మెడికల్ బిల్లు రాదని తెలుసుకున్న బాధితుడు చెన్నయ్య రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు టి.పెద్దిరెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డికు విషయాన్ని వివరించారు. బాధిత చెన్నయ్యకు సంఘం ప్రతినిధులు అండగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఆ శాఖ అధికారులపై ఒత్తిడి చేశారు. ఎట్టకేలకు బుధవారం విచారణ జరిగింది. విచారణ అధికారి జగత్ శ్రీనివాస్‌కు తప్పు జరిగిందని అర్ధమైంది. అక్రమంగా వ్యవహరించిన ఇజాజ్ అహ్మద్‌పై అక్రమాలు వెలుగులోకి రావడంతో నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిసింది. అక్రమాలకు పాల్పడుతున్న ఇజాజ్‌అహ్మద్‌ను సస్పెండ్ చేయాలని ఎపి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు టి.పెద్దిరెడ్డి, మీడగ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

డిబిఆర్‌సి రాష్ట్ర మహిళా కో-ఆర్డినేటర్ ఎం హేమలత

ప్రజాశక్తి-దర్శి

మహిళల రక్షణ చట్టాలు, హక్కుల గురించి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం గురించి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రంలో డిబిఆర్‌సి రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా స్థాయిలో మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో డిబిఆర్‌సి రాష్ట్ర మహిళ కో-ఆర్డినేటర్ ఎం హేమలత మాట్లాడుతూ బాల్యంలో ఆడబిడ్డలకు వివాహాలు చేయరాదని అన్నారు. ప్రతి మహిళ తల్లిగా, భార్యగా, బిడ్డగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న మన దేశంలో ఆడపిల్లలను రక్షించుకునేందుకు నేటికీ చట్టాల మీద ఆధారపడవలసిరావడం దురదృష్టకరమన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ అధికారి సిహెచ్ భారతి మాట్లాడుతూ నేటి సమాజ అభివృద్ధిలో కుటుంబ బాధ్యతల్లో స్త్రీ పాత్ర ఎంతో ప్రముఖమైన పాత్ర ఉన్నదని కొనియాడారు. మహిళలు వివక్షకు గురికాకుండా అన్ని విషయాల్లో సమానంగా ఉండాలని అన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి, గృహహింస వ్యతిరేక చట్టం గురించి వివరించారు. జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ వేము రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య భద్రత, శ్రేయస్సుకు హాని కలిగించటం, మహిళలను శారీరకంగా, మానసికంగా బాధించడం, వరకట్నం డిమాండ్ చేయడం, లైంగిక వేధింపులకు గురిచేయటం, అశ్లీల విషయాలను చూడడానికి బలవంతం చేయటం, మగ పిల్లలను కనాలని చెప్పటం నేరమన్నారు. సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎస్‌కె రజియాబేగం మాట్లాడుతూ సమాజాభివృద్ధిని ఆ సమాజంలో మహిళల అభివృద్ధితో లెక్కిస్తానని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్న మాటలను గుర్తు చేశారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించడం సాధ్యం కాదన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం హోమ్ సైన్స్ విభాగం శాస్త్రవేత్త పి మానస మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత హేయమన్నారు. ఆడబిడ్డ పెళ్లి కోసం కాదు చదువు కోసమని ప్రతి తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. సమాజంలో మహిళల పట్ల లైంగిక వేధింపులు పరిపాటిగా మారాయని అన్నారు. వీటిని నివారించేందుకు ఉన్న చట్టాలను మహిళలు అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమం లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్‌గా మహిళల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ గుత్తి కోటేశ్వరరావు, దర్శి, ముండ్లమూరు మండలాల ఏరియా కో-ఆర్డినేటర్లు గుంటూరు నాగమణి, తప్పెట డేవిడ్, సార్ట్ సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఆర్ విజయలక్ష్మి, మండల సమైక్య కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు, వివిధ మండలాల నుండి



సభలో మాట్లాడుతున్న డిబిఆర్‌సి రాష్ట్ర మహిళ కో-ఆర్డినేటర్ ఎం హేమలత

20న పాస్టర్లకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి


బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

నియోజకవర్గంలోని ఐదు మండలాల పాస్టర్ దంపతులకు క్రిస్మస్ సందర్భంగా ఈ నెల 20న ఉదయం 10 గంటలకు పొదిలి రోడ్‌లోని తమ నివాసంలో దుస్తులు పంపిణీ జరుగుతుందని జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసనసభ్యులు, వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి బుధవారం తెలిపారు.


జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న దృశ్యం

జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక ఆది ఆంధ్రపాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు బుధవారం ప్రధానోపాధ్యాయులు గాయం కాశిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుక్రీస్తు అన్నారు. ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. అందరూ ఐకమత్యంతో జీవించాలని, సమాజం పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ కలిగి ఉండాలని అన్నారు. జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత చౌటపల్లి ప్రధానోపాధ్యాయులు శైలజను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రసారమాధ్యమాలకు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నిసనం రూతు, ఉపాధ్యాయులు ఎస్‌కెజి మస్తాన్, రహీం, అంగన్‌వాడి కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్

రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-దర్శి

రెవెన్యూ సమస్యలన్నీ రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవచ్చని తహశీల్దార్ ఎం శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని సామంతపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సు ఆ గ్రామ సర్పంచి అమరా గంగమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులతో గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా 18 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఎక్కువగా పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్‌పై వచ్చినట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలతోపాటు ఇతర సమస్యలపై వినతి పత్రం అందజేస్తే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ పి శ్రీనివాసరావు, విఆర్ఓ, సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో తినుబండరాల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో జిల్లాలోని మహిళా రైతులకు చిరుధాన్యాలతో బేకరీ తినుబండారాల తయారీపై శిక్షణను గృహ విజ్ఞాన శాస్త్రవేత్త టి మానస బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఖాళీగా ఇంటి వద్ద ఉండకుండా చిరుధాన్యాలతో ఇంటిలోనే బేకరీలో లభించే తినుబండారాలను ఏ విధంగా తయారు చేసుకోవాలో వివరించారు. తమకు తాముగా స్వయంగా చిరుధాన్యాలతో బేకరీ ఐటమ్స్ చేసుకోవడం వల్ల చిరుధాన్యాల వినియోగాన్ని పెంచుకుంటూ ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవచ్చని వివరించారు. చిరుధాన్యాలు డైరెక్ట్‌గా ఆహారంగా తీసుకోవడంకంటే చిన్న చిన్న స్నాక్స్ (తినుబండారాలు) రూపంలో తయారు చేసుకొని కుటుంబ సమేతంగా తినడానికి ఎక్కువగా మక్కువ చూపుతారని తెలిపారు. మహిళలు ఒక సమూహంగా ఏర్పడి చిరుధాన్యాలతో బేకరీ ఐటమ్స్ తయారు చేసి అమ్ముకున్నట్లయితే స్వయం సమృద్ధిగా ఎదగడానికి దోహదపడుతుందని వివరించారు. కెవికె హెడ్ డాక్టర్ జి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చిరుధాన్యాలకు చాలా ప్రాముఖ్యత ఉందని చెప్పారు. దీనితో తయారు చేసిన ప్రతి తినుబండారం పోషక విలువలతో కూడుకున్నదని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌జిఓ డిబిఆర్‌సి సిబ్బంది, మహిళా రైతులు పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న కెవికె ప్రధాన శాస్త్రవేత్త రమేష్

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

25 మందికి కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని తూర్పు చౌటపాలెంలో మాజీ ఎఎంసి చైర్మన్, ఆ గ్రామానికి చెందిన కెవి రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రోటి క్లబ్ డక్కన్ కంపెనీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మంచినీటి ప్లాంటును రోటరీ క్లబ్ గవర్నర్ శరత్ చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెవి రెడ్డి మహిళలకు ఉచితంగా 60మంచినీటి క్యాన్లను పంపిణీ చేశారు. స్థానిక సానికొమ్ము తిరుపతిరెడ్డి షాపు వద్ద 25 మంది మహిళలకు కుట్టు మిషన్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ జిల్లా గవర్నర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ దేశంలో అనేక సేవలు అందిస్తుందని అన్నారు. ప్రధానంగా త్రాగునీటికి, విద్యకు, జీవన వృత్తికి ఎక్కువగా ప్రాదాన్యత ఇస్తుందన్నారు. ఆర్ఓ ప్లాంట్ దాత కెవి రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రోటరి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పానుగంటి కోటేశ్వరరావు, బి నాగేశ్వర్‌రెడ్డి, సభ్యులు సోము దుర్గారెడ్డి, డాక్టర్ కోటిరెడ్డి, నారాయణరెడ్డి, ఆర్ శ్రీనివాసరావు, రాజారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.


రోటరీ ఆధ్వర్యంలో మహిళలకు 25 కుట్టుమిషన్‌లు పంపిణీ

చిల్లచెట్లు తొలగింపు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

డొక్కల వాగు నుంచి సిఎస్‌పురం చెరువుకు నీరు చేరే సప్లై ఛానల్లో ఉన్న చిల్ల చెట్లను బుధవారం తొలగించారు. ఈ సప్లై ఛానల్లో చిల్ల చెట్లు ముళ్ళకంప ఏపుగా పెరిగి పోవడంతో నీరు సక్రమంగా చెరువుకు చేరడం లేదు. దీనిని గుర్తించిన నూతనంగా ఎన్నికైన సిఎస్‌పురం సాగు నీటి సంఘం అధ్యక్షుడు తోట రామయ్య, వైస్ ఉపాధ్యక్షుడు రాగిణి వెంకటేశ్వర్లు బుధవారం సప్లై ఛానల్లో అడ్డుగా ఉన్న చిల్ల చెట్లు, ముళ్ళ కంపను శుభ్రం చేయించారు. దీంతో డొక్కల వాగు నుంచి చెరువుకు నీరు సక్రమంగా చేరే అవకాశం కల్పించారు. కార్యక్రమంలో పలువురు రైతులు , నాయకులు పాల్గొన్నారు.


చెట్లు తొలగింపజేస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్లు


కరపత్రాలు ఆచరిస్తున్న ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు

పదోతరగతి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-దర్శి

డిసెంబర్ 22న స్థానిక గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞా వికాస పరీక్ష నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మినిగ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలే కాకుండా విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ఇలాంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. దానికి ఈ పరీక్ష బాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె విజయ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి విజేతలకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె ఖలేషావలి, యుటిఎఫ్ జిహెచ్‌ఎస్ కాంప్లెక్స్ ఛైర్మన్ పి రంగారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె విజయ్, ఎస్ఎఫ్ఐ దర్శి నాయకులు నాగేశ్వరరావు, కె ఆనంద్, సిహెచ్ చార్లెస్ పాల్గొన్నారు.



ఎస్పీ నుంచి ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై టి రమేష్

ఎస్ఐ రమేష్‌కు ఎస్పీ అభినందన

ప్రజాశక్తి - మర్రిపూడి

మండలంలో కేసులను సకాలంలో నమోదు చేయించటం, వాటిని చేధించడంలో మంచి ప్రతిభ కనబరిచి విశేష కృషి చేసిన స్థానిక ఎస్ఐ టి రమేష్ బాబును ఎస్పీ ఎఆర్ దామోదర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఐకు ప్రశంస పత్రం అందజేశారు.

భూసమస్యలు పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు కె. రవిబాబు తెలిపారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. మండల పరిధిలోని పుట్టా వారి పాలెం, పాత మాగులూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భూ కొలతల్లో తేడాలు, సర్వేనెంబర్లలో మార్పులు, వారసత్వం పేరు నమోదు, భూ సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణం లో తేడాలు, రీ సర్వే రికార్డుల్లో తప్పులు, అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం తదితర సమస్యలపై రైతులు అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. పుట్టావారిపాలెం గ్రామంలో పొలాలకు వెళ్లే రహదారి నుంచి ఎక్స్ ప్రెస్ హైవే రోడ్డు ఎక్కేందుకు లింకు రోడ్డుకు స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులకు కొత్త పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్ బాబు, డిటీ రాఘవరావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు భాస్కర్ రెడ్డి, ఆర్ఐ రామారావు, విఆర్ఒ రజియా బేగం, సర్వేయర్లు పుష్పలత, ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి హనుమంతు నాయక్, స్థానిక నాయకులు సన్నెబోయిన వెంకటరావు, సింబోతుల వీరయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, ఒర్సు శ్రీనివాసరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.


పర్చూరులో అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దారు బ్రహ్మయ్య

చీరాల : భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు గోపికష్ణ తెలిపారు. మండల పరిధిలోని దేవాంగపురిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించిన అన్ని రికార్డులు రెవెన్యూ సదస్సులో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అర్జున్, ఆర్ఐ కుమార్, ఎఒ సుమతి, ఏండోమెంట్ మేనేజర్ శివ నాగ దాసు,సర్వేయర్, కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. మండల కేంద్రమైన పర్చూరులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై 12, డ్రైనేజీ సమస్యపై 1, దేవాదాయ శాఖకు సంబంధించిన సమస్యపై ఒక అర్జీ వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. అనంతరం రైతులకు ఆర్ఒఆర్‌లు, 1 బి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రేమ్ కుమార్, సర్వేయర్, విఆర్ఒ శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

వేమూరు : చుండూరు మండలం ఆలపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చేబ్రోలు ఆదాం అనే వ్యక్తి తమ ఇంటికి వెళ్లే దారిని కొందరు ఆక్రమించి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సదస్సులో తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఆక్రమణలను తొలగించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గద్దె విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - చీరాల

ఎరువుల దుకాణదారులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని ఎడిఎ కెఐ. సుదర్శన్‌రాజు తెలిపారు. చీరాలలోని ఎరువుల దుకాణాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ చీరాల మండలంలో గతంలో సుమారు 25 ఎరువుల దుకాణాలు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం 15 దుకాణాలు మాత్రమే నిర్వహణలో ఉన్నట్లు తెలిపారు. నిబంధనలు పాటించని దుకాణాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎరువుల లైసెన్సు, స్టాక్ రిజిస్టర్ బిల్లులను పరిశీలించారు. ఈ కార్యక్రక్రమంలో ఎడిఎ కెఐ.సుదర్శన్ రాజు, ఎఒ కమల్ రాజు, స్థానిక ఎఒ సుమతి, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరు : మండలంపరిధిలోని ఎరువుల దుకాణాలను కమిషనరేట్ అఫ్ అగ్రికల్చర్ డిపార్టమెంట్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. పర్చూరులోని సతీష్ ట్రేడర్స్, మహాలక్ష్మి సీడ్స్, సాయి కష్ణ సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సుదర్శన్ రాజు, ఎఒ కమల్ రాజు, స్థానిక ఎడిఎ మోహనరావు, ఎఒ రామోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బల్లికువర

గర్భిణులు, చిన్నారులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సిడిపిఒ సుధ తెలిపారు. మండలపరిధిలోని కొత్త మల్లయ్యపాలెం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బల్లికురవ, సంతమాగులూరులోని తొమ్మిది అంగన్‌వాడీ కేంద్రాలను పోషక వాటికకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం సిడిపిఒ చిన్నారులకు ఆహారాన్ని తినిపించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి పాల్గొన్నారు.

వేగంగా హైవే అండర్ డ్రైనేజీ పనులు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో హైవే అధికారులు కదిలారు. వాడరేవు - పిడుగురాళ్ల రోడ్డు విస్తరణలో భాగంగా పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే ఏలూరి హైవే అధికారులతో ఇటీవల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. తిమ్మరాజుపాలెం -పర్చూరు మధ్య ఉన్న సబ్ స్టేషన్ సమీపంలో వరద కాలువ లేకపోవడం వల్ల పంటలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అక్కడ అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ సిస్టం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో అధికారులు, కాంట్రాక్టర్ సంబంధిత కాజ్ వే ప్రాంతంలో రెండు లైనుల పెద్ద పైపులతో పైపులైన్ పనులను బుధవారం ప్రారంభించారు.


పైపుల ఏర్పాటు కోసం కాలువ తీస్తున్న దృశ్యం

తిమ్మరాజుపాలెం ప్రక్కనే ఉన్న మరో కాజ్ వే స్థానంలో ఏర్పాటు చేయ తలపెట్టిన పైపులైన్ ను తొలగించి 10 మీటర్లు వెడల్పు,3 మీటర్లు ఎత్తులో బ్రిడ్జ (అండర్ డ్రైనేజీ) నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఎఒ

ప్రజాశక్తి- అద్దంకి

శనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ కొ్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని కోటికలపూడి, కుంకుపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వర రావు,గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మి తులసి, సర్పంచి గాలం శ్రీను పాల్గొన్నారు.

బల్లికురవ : మండల పరిధిలోని నక్క బొక్కలపాడు, మల్లయ్యపాలెంలోపొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ కుమారి, విఎఎలు లక్ష్మణ్,సుభాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు : పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా విత్తశుద్ధి చేసుకోవాలని బాపట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని తురిమెళ్ళ, ఇంటూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ లోకేశ్వరి, ఎఇఒ శ్రీకాంత్, విఎఎలు భాస్కర్, భార్గవి, మణికంఠ, రైతులు పాల్గొన్నారు.

కారంచేడు : మండల పరిధిలోని జలుబులవారిపాలెం నాయుడువారి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల డిఆర్‌సి ఎడిఎ రత్నకుమారి మాట్లాడుతూ శనగ పంటపై ఎండు తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు



అద్దంకిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ

వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ అధికారి హారిక, వ్యవసాయ సహాయకుడు కిషోర్, రైతులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండల పరిధిలోని అనంతవరం, సూరవరపుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఒ మేరిమ్మ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు శ్రీనివాసరావు, ఆదినారాయణ, సుబ్బారావు, బసవయ్య పాల్గొన్నారు.

పర్చూరు : మండల పరిధిలోని చింతగుంట పాలెం, పెద్దివారిపాలెం పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది ఎఒ రామ్మోహనరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మోహనరావు మాట్లాడుతూ రైతులు ప్రతి 3 సంవత్సరాలకు ఒక సారి భూసార పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, విఎఎలు మధు, నవీన్ పాల్గొన్నారు.

గ్రామాల సుస్థిరాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి - నగరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివద్ధి, పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల సుస్థిరాభివద్ధి, లక్ష్యాల సాధనపై మండల అభివద్ధి కార్యాలయంలో బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బొర్రా శ్రీనివాసరావు, ఫ్యాకల్టీ ఎల్. మంజుల, అంగన్‌వాడీ సూపర్ వైజర్ జి. వీరాంజనేయులు, ఎంఇఒ-2 శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్, సర్పంచులు, కార్యదదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల పరిధిలోని ఐలవరం గ్రామంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు తెలిపారు. ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, గూడవల్లి వారి ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలిపారు. ఈ శిబిరంలో కంటిలో శుక్లాలు, పొరలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని ఈపురుపాలెం శివారు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు ఆదేశాల మేరకు తహశీల్దారు గోపికష్ణ ఆధ్వర్యంలో విఆర్ఒ శివారెడ్డి ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సీజ్ చేసి ఈపురిపాలెం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మోడల్ టెస్టు పేపర్లు అందజేత

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ అధ్యర్యంలో ముద్రించిన పదవ తరగతి మోడల్ టెస్టు పేపర్లను బుధవారం అందజేశారు. పాఠశాల పూర్వవిద్యార్థి, పాఠశాల అభివద్ధి కమిటీ కార్యదర్శి, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ సోమేపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మోడల్ టెస్టు పేపర్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బూదటి సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య, పాఠశాల సెక్రటరీ సురేష్ బాబు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ, దామా రామాంజ నేయులు, అమర శ్రీను, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- మార్టూరు : మండల పరిధిలోని కొలలపూడి గ్రామంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ఇంటరాక్టివ్ సెషన్‌లో భాగంగా పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, చిన్నారులపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మార్టూరు మోడల్ మండలం ఆర్‌వైఎస్ఎస్ సిబ్బంది ఎంటి ఉపల్ప శివశంకర్, హెచ్‌అండ్ఎన్ ఎన్ఎఫ్ఎఫ్ శశికళ, ఐబి జండర్ ఎన్ఎఫ్ఎఫ్ తులసి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి- భట్టిప్రోలు : ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చునని మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని చింతమోటు గ్రామంలో చందోలు సుశీలకు చెందిన మినీఎన్‌పిఎం షాపుల బుధవారం అజ్ఞాస్త్రం తయారీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ అజ్ఞాస్త్రాని అన్ని రకాల పంటల్లో పురుగుల నివారణ కోసం వినియోగించు కోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్-2 సిహెచ్.సునీత, ఐసిఆర్‌పిఎస్‌లు పరిమళ, ప్రసన్న, సుశీల తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే శానిటేషన్ కార్మికులతో పాటు వాచ్‌మెన్‌ల వేతనాలు ఆరు నెలలుగా ఇవ్వలేదని, వెంటనే జీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, వాచ్‌మెన్‌లకు జీతాలు అతి తక్కువగా ఉన్నాయన్నారు. నెలకు ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనన్నారు. ఇచ్చే తక్కువ వేతనం కూడా నెలల తరబడి నిలుపుదల చేస్తే అదే ఆధారంగా జీవనం సాగిస్తున్న కుటుంబాల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డిఎఓ రవీంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, మండల నాయకులు జి.నాగరాజు, శానిటేషన్ యూనియన్ నాయకురాళ్లు లక్ష్మి, చంద్రకళ, మహాలక్ష్మి, కళావతి, రామలక్ష్మి, రమాదేవి, వాచ్‌మెన్ యూనియన్ నాయకులు రాజశేఖర్, కాశయ్య, యాకోబు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మికులు

పెంచిన ఛార్జీలు తగ్గించాలని

కరెంట్ బిల్లులు దహనం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు బిల్లులను రద్దు చేయాలని సిపిఎం మున్సిపల్ వర్కర్స్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కరెంట్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై వేల కోట్ల రూపాయల కరెంటు బిల్లుల భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్‌మీటర్లు బిగించవద్దని, ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వం భరించాలని, విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, డివిజన్ శాఖ కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, బుట్టిరామయ్య, దివ్య, శిరోమణి, కే మరియమ్మ, కే యాకోబు, కే రవి, నాగమ్మ, కాశయ్య పాల్గొన్నారు.


బిల్లులు దహనం చేస్తున్న నాయకులు

'గొట్టిపాటి' నివాసంలో కీలక సమావేశం

- ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ
- ఎంపిక బాధ్యతను సిఎంకు వదిలేసిన నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నివాసంలో కీలక సమావేశం బుధవారం జరిగింది. అమరావతిలోని మంత్రి గొట్టిపాటి నివాసంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ పరిధిలోని ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమయ్యారు. సమావేశంలో పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్ఎస్‌పి కాలువ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షుడి ఎంపిక కోసం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. కమిటీ అధ్యక్షుని ఎంపికలో ఏకాభిప్రాయం సాధించేందుకు మంత్రి గొట్టిపాటి ప్రయత్నం చేశారు. ఎంపిక బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వదిలేస్తూ నేతలు తీర్మానించారు. సమావేశంలో చీఫ్ విప్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్సీ కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, అరవింద్ బాబు, దామచర్ల జనార్ధనరావు, జూలకంటి బ్రహ్మా రెడ్డి, ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి జె.పార్ధసారధి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖాధికారిగా డిప్యూటీ కలెక్టర్ జె.పార్ధసారధి బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను కలసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీ వర్గాల కోసం ప్రభుత్వం అందజేసే పథకాలను వారికి అందజేయాలని మైనార్టీ సంక్షేమ అధికారికి సూచించారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పార్ధసారధి

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులివ్వండి: మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు రూరల్ మండలం గుండాయపాలెం నుండి సముద్ర తీరానికి వెళ్లే మార్గంలో బకింగ్ హామ్ కెనాల్‌పై రూ. 17 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర పోర్ట్ షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్‌ను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం కలసి జ్యోతి ప్రజల్వన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో 2095 మంది దష్టి లోపంతో, 2682 మంది వినికిడి లోపంతో, 10,452 మంది ఆర్థో విభాగాలలో మరియు 353 మంది మానసికంగా మొత్తం 15 వేల 582 మంది సదరం ధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నారని, వీరు రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్లు పొందుతున్నారన్నారు. వీరికి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అవసరమైన వారికి పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన వికలాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలు మరియు పంచాయతీలలో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయబడిన షాపుల కేటాయింపులో 5 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో వీరికి ప్రభుత్వ ఉద్యోగాలలో 100 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా ప్రత్యేక నియామక ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకానికి 52 సంవత్సరాల వరకు వయసు సడలింపు కలదని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక దష్టి సారించి వారికి అవసరమైన రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వీరికి ఔట్సోర్సింగ్ ద్వారా నియామకం కల్పించాలని అందుకు ఉత్తర్వులు తయారు చేయాలని ప్రకాశం జిల్లా, సహాయ సంచాలకుల వారికి జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. అధికారుల ప్రసంగాలను వినికిడి లోపం గల విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠశాల ఉపాధ్యాయురాలిచే సైగల ద్వారా అర్థమయ్యే విధంగా తెలియజేయటానికి కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఏమైనా సమస్యలు ఉన్న యెడల వాటిని సత్వరమే పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి ప్రణవ్ మాట్లాడారు. తొలుత జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

'ఫైవ్‌స్టార్ ఫైనాన్స్' హెచ్చరిక

- ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలకు బలవుతున్న దళితులు
- భగవాన్‌రాజుపాలెంలో ఊరు వదిలి వెళ్లిపోయిన బాధితులు

ప్రజాశక్తి-పంగులూరు

ఇక్కడి ఫొటోలో కనబడుతున్న రేకుల ఇల్లు పంగులూరు మండలం భగవాన్‌రాజుపాలెం గ్రామ దళిత కాలనీలోని నాగిపోగు యేసు రత్నం కుమారుడు నాగిపోగు మస్తాన్‌ది. ఇంట్లో మస్తాన్, అతని భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉంటారు. వీరికి ఇది తప్ప ఇంకెక్కడా సెంటు భూమి కూడా లేదు. కేవలం రెక్కల కష్టంపైనే ఆధారపడి జీవించే కుటుంబం. మస్తాన్ ఫైవ్‌స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ దగ్గర పది నెలల క్రితం ఇంటిని తాకట్టు పెట్టి.. రూ.2.50 లక్షల రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ మొదలైన ఖర్చులు పోనూ ఆయన అకౌంట్లో ఫైనాన్స్ సంస్థ వాళ్లు రూ.2.25 లక్షలు వేశారు. ఈ బాకీ నెలకు రూ.6,525 చొప్పున ఐదు సంవత్సరాలు పాటు తీర్చాల్సి ఉంది. ఆరు నెలల పాటు కిస్తీలు బాగానే చెల్లించిన మస్తాన్.. ఇంట్లో ఆర్థిక పరిస్థితుల కారణంగా నాలుగు నెలల పాటు కిస్తీ డబ్బులు చెల్లించలేదు. దీంతో ఫైవ్‌స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ వాళ్లు ఇంటి ముందు గోడపై తమ బాకీ చెల్లించనందున ఫైనాన్స్ వాళ్లు 'హెచ్చరిక' అంటూ ఆ ఇంటిని సంస్థకు తాకట్టు పెట్టారని, ఎవరూ ఎలాంటి లావాదేవీలు జరపరాదని ముద్ర వేశారు. దీంతో అవమాన భారంతో ఆ కుటుంబం మొత్తం గ్రామంలో తిరగలేక, అప్పు తీర్చే మార్గం లేక ఇల్లు, ఊరు వదిలి.. దూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈ పరిస్థితి భగవాన్‌రాజుపాలెంలోని నాగిపోగు మస్తాన్ ది ఒక్కడిదే కాదు. ఈ చుట్టుపక్కల గ్రామాల్లోని దళిత కాలనీలో ఉన్న ఎక్కువమంది దళితుల పరిస్థితి ఇదే.. పిల్లల చదువుల కోసం, కౌలు భూములు సాగుకు పెట్టుబడిగా, ఇతరత్రా కుటుంబ ఖర్చుల కోసం ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయించి, ఇల్లు తాకట్టు పెట్టి రుణాలు తీసుకుంటున్నారు. అధిక వడ్డీలు చెల్లించలేక, నెలవారీ కిస్తీలు భారమై.. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల సిబ్బంది పెట్టే ఇబ్బందులను భరిస్తున్నారు. అంతేకాక ఈ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ఇళ్లపై 'ఈ ఇల్లు అమ్మబడును' అని రాయటం, తలుపులకు తాళాలు వేసి సీలు వేయటం నిత్యకత్యంగా జరుగుతోంది. అనేక దళిత కుటుంబాలు అవమానభారంతో, బాకీలు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మంగళవారం నాడు బైటమంజులూరు దళిత కాలనీలో సుజాత ఇంటికి కూడా ఐఐఎఫ్ఎల్ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది తాళం వేసి సీలు వేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ప్రాంతంలో సుమారు 26 ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ఇల్లు తాకట్టు పెట్టుకొని పేదలకు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తున్నాయి. కిస్తీలు చెల్లించటం లేటయితే వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ ఇళ్లను స్వాధీనం చేసుకుంటున్నాయి.


మస్తాన్ ఇంటిపై 'హెచ్చరిక' అంటూ ఫైనాన్స్ వారు రాసిన దృశ్యం (సర్కిల్‌లో)

ప్రభుత్వమే ఆదుకోవాలి..

ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి పేదలను ప్రభుత్వమే ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు మొండ్రు ఆంజనేయులు, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. ఐఐఎఫ్ఎల్ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ ఇంటికి తాళం వేసి సీలు వేసిన ఆలూరి సుజాత కుటుంబసభ్యులను బుధవారం ఉదయం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రామారావు, ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అవసరాలను, కౌలు రైతుల అవసరాలను గుర్తించి రుణాలు ఇవ్వకపోవడం వల్లనే ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలను పేదలు ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. దీన్ని అవకాశంగా తీసుకొని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు పేదల నుండి అత్యధిక వడ్డీ వసూలు చేస్తూ, ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. అనంతరం రేణంగివరం ఎస్ఐ వినోద్‌బాబును ప్రజాసంఘాల నేతలు కలిశారు. ఫైనాన్స్ సంస్థల ఆగడాలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సరికొండ రామచంద్రరాజు, పూసపాటి సుబ్బరాజు, సరికొండ లక్ష్మణ్‌రాజు పాల్గొన్నారు.


సుజాత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ప్రజాసంఘాల నేతలు